www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

బుధవారం ,16-10-2024 సంపుటి :3 సంచిక :172 పేజీలు : 8 వెల :2/-

Printed : ANANTAPUR

Circulated : ANANTAPUR, SRI SATYASAI, PRAKASHAM, BAPATLA,SURYAPETA

## ప్రిడేటర్ డ్రోన్‌ల ఒప్పందం..




అక్షర టైమ్స్:-31 ప్రిడేటర్ డ్రోన్‌లను కొనుగోలు చేసేందుకు భారత్ అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందంపై ఇరు పక్షాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందానికి సంబంధించి ఇరు దేశాల మధ్య చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ డీల్ విలువ రూ. 32 వేల కోట్లు. ఇది సముద్రం నుండి ఉపరితలం.. ఆకాశం వరకు భారతదేశం యొక్క సమ్మె, నిఘా సామర్థ్యాలను సమర్థవంతంగా పెంచుతుంది. ఈ ఒప్పందానికి రక్షణ శాఖ కేబినెట్ కమిటీ గత వారమే ఆమోదం తెలిపింది. భారత్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులు, సైనికాధికారుల సమక్షంలో ఒప్పందం కుదిరింది. హిందూ మహాసముద్రంలో భారత నిఘా సామర్థ్యంలో విపరీతమైన పెంపుదల ఉంటుందని.. గత ఏడాది ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా 31 ప్రిడేటర్ డ్రోన్‌లను కొనుగోలు చేసేందుకు భారత్‌తో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రాముఖ్యత గురించి స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ.. ఈ డీల్ రెండు దేశాల వ్యూహాత్మక సాంకేతిక సహకారం, సైనిక సహకారాన్ని గణనీయంగా పెంచుతుందని అన్నారు. ప్రిడేటర్ డ్రోన్స్ కొనుగోలుతో.. హిందూ మహాసముద్రంలో భారత నావికాదళం యొక్క నిఘా శక్తి అనేక రెట్లు పెరుగుతుందని రక్షణ నిపుణుల అభిప్రాయం.

## రైతు దుర్మరణం చెందటం బాధాకరం



అమరావతి,అక్షర టైమ్స్:-అన్నమయ్య జిల్లా పీలేరు సమీపంలోని బందార్లపల్లెలో ఏనుగుల సంచారం వల్ల రాజారెడ్డి అనే రైతు దుర్మరణం పాలైన ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. ఏనుగుల వల్ల రైతు దుర్మరణం చెందటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని అటవీ శాఖ అధికారులు పరామర్శించి భరోసా ఇవ్వాలని ఆదేశించారు. మృతుని కుటుంబానికి అందాల్సిన నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ అందించే కుంకీ ఏనుగులు వీలైనంత త్వరగా మన రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు. పీలేరు సమీపంలోని బందార్లపల్లెలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది.. అటవీప్రాంతం నుంచి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఏనుగులు గుంపు విధ్వంసం సృష్టించాయి.. దేవళంపేట, అయ్యావాండ్లపల్లె, ఎర్రపాపిరెడ్డి పల్లెలో ఏనుగుల గుంపు పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి.. వరి పంటను తొక్కి నాశనం చేశాయి ఏనుగులు.. ఇక, ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి చెందాడు.. పుంగనూరు నుండి పీలేరు వైపునకు వెళ్తున్న ఏనుగుల గుంపు.. పీలేరు సమీపంలో ఇందిరమ్మ కాలనీ వద్ద మామిడి తోటలోకి చొరబడ్డాయి.. ఏకంగా 15 ఏనుగులు గుంపు మామితోటలను ధ్వంసం చేసింది.. అయితే, మామిడి తోపు యజమాని రాజారెడ్డిని ఏనుగులు తొక్కి చంపేశాయి. దీంతో, ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.. మరోవైపు ఏనుగుల గుంపు సృష్టించిన విధ్వంసంపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు రైతులు.. ఇక, ఆ ఏనుగులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించారు ఫారెస్ట్ అధికారులు. కాగా, ఇప్పటికే ఏనుగుల సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిసారించిన విషయం విదితమే.. దీనిపై ఏపీ-కర్ణాటక

## రేవంత్‌రెడ్డిపై రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు



హైదరాబాద్ ,అక్షర టైమ్స్:-దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం కరెక్టు కాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం వద్ద రాడార్ కేంద్రానికి ఆయన శంకు స్థాపన చేశారు. రాజకీయ పార్టీలు వేరైనప్పటికీ దేశాభివృద్ధికి కోసం అందరు కలిసి పని చేయాలని కేంద్ర మంత్రి అన్నారు. ముఖ్యంగా రాడార్ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ సర్కార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన కృషి ప్రసంశనీయం అన్నారు. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కి మంచి పేరు ఉంది అన్నారు. దేశ భద్రతలో రాడార్ స్టేషన్ కీలకం అన్నారు. కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎప్పటికప్పుడు మారుతోంది అన్నారు. రాజకీయాలు వేరు.. దేశ భద్రత వేరు అన్నారు. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ప్రస్తుతం ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చిందని తెలిపారు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి రోజున ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

## ఈడీ అటాచ్ ..!

అక్షర టైమ్స్:-గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబుపై ఈడీ నమోదు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. స్కిల్ కేసులో గతంలో చంద్రబాబు అరెస్టు తర్వాత ఈడీ పలు చర్యలు తీసుకుంది. అయితే ఇదే కేసులో చంద్రబాబుకు బెయిల్ లభించడం, రాష్ట్రంలో ప్రభుత్వం మారడం జరిగాక ఈడీ చర్యలు కూడా తగ్గిపోయాయి. అయితే తాజాగా మరోసారి ఈడీ కొరడా ఝుళిపించింది. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ అక్రమాల కేసులో హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఇవాళ రూ. 23.54 కోట్ల మేర చర, స్థిరాస్తుల్ని అటాచ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ ప్రెస్ నోట్ కూడా విడుదల చేసింది. ఏపీఎస్ఎస్డీసీకి చెందిన సీమెన్స్ ప్రాజెక్టులో మనీలాండరింగ్ కు సంబంధించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈడీ ఆ ప్రకటనలో తెలిపింది. ఏపీలో నైపుణ్యాల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టు ఉద్దేశించిందని ఈడీ పేర్కొంది.

## పోలవరంను 2027..

అమరావతి,అక్షర టైమ్స్:-నాలుగు మాసాల్లో హామీలు నెరవేరుస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు పోలవరం ప్రాజెక్టుకు 2500కోట్లు వచ్చాయని, పోలవరం 2027కు పూర్తి చేస్తామని వెల్లడించారు. అమరావతిలో నవంబర్‌లో పనులు మొదలు పెడుతున్నామని ప్రకటించారు. లిక్కర్ పాలసీపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మద్యం తయారీ అమ్మకాన్ని దగ్గర పెట్టుకుని జగన్ అడ్డంగా దోచుకున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. లిక్కర్‌లో 40 వేలకోట్లు దోచుకున్నారని, 60 రూపాయలు వున్న క్వార్టర్ బాటల్ 250కి అమ్ముకున్నాడని విమర్శించారు. రాజమండ్రిలో మంత్రి అచ్చెం నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. 90వేల దరఖాస్తులు మద్యం కోసం వస్తే 1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను సర్వ నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం 120 రోజులు అయ్యింది. వెంటిలేటర్ మీద నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను జగన్ సర్వ నాశనం చేశారని ఆరోపించారు. ఇసుక రీచ్‌లు రేపట్నుంచి మొదలవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. పది రోజుల్లో ఇసుక సమస్య తీరుతుందన్నారు. నేరుగా ఇసుకను రీచ్‌లో నుంచే కొనుగోలు చేసే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇసుకను జగన్ గుప్పెట్లో పెట్టుకుని దోచుకున్నాడని ఆరోపించారు. 120రోజుల్లో పాలనలో కూటమి ప్రభుత్వం ఓ నమ్మకాన్ని కల్పించిందని అన్నారు. వర్షాల వల్ల ముంపునకు గురైతే విజయవాడలో బాధితులకు 15 రోజుల్లోనే పరిహారం ఇచ్చామని గుర్తు చేశారు. ఒక ప్రణాళిక బద్ధంగా పని చేసి ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేస్తామన్నారు.

## సిండికేట్ల చేతికే లిక్కర్ షాపులు..!




అక్షర టైమ్స్:-ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది. పాత పాలసీతో ప్రజలకు అధిక ధరలకు మద్యం అమ్మారని, నకిలీ మద్యం విక్రయించారని ఆరోపించింది. తాజాగా తెలంగాణ తరహాలో నూతన ఎక్సైజ్ పాలసీని అముల చేయాలని నిర్ణయించింది. 3 వేలకుపైగా మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు లాటరీ పద్ధతిలో కేటాయించింది. అక్టోబర్ 17 నుంచి నూతన మద్యం పాలసీ అములలోకి రానుంది. ఇందులో 99 రూపాయలకే మద్యం అందిస్తామని ప్రభుత్వం తెలిపింది. అయితే మద్యం షాపుల కేటాయింపుపై ఏపీపీసీసీ చీఫ్ వైఎస్. షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో చోద్యం చూశారని ఆరోపించారు. అధికార కూటమి నేతలకే 3 వేలకుపైగా దుకాణాలు కట్టబెట్టారని పేర్కొన్నారు. కొందరు నేతలు టెండర్లు వేయొద్దని బెదిరించారని, టెండర్ వేసి షాపు దక్కించుకున్నా తమకు కమీషన్ ఇవ్వాలని బహిరంగంగానే భయపెట్టారని, గుర్తుచేశారు. షాపుల కేటాయింపులో పారదర్శకత, నిస్పాక్షితక ఎంత గొప్పగా ఉందో అర్థమవుతుందన్నారు. వారి కనుసన్నల్లోనే.. ఏపీలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే జరిగింది. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు, లీడర్లు చక్రం తిప్పారని ఆరోపించారు. తమను కాదని టెండర్ వేస్తే ప్రాణాలు పోతాయని కూడా బెదిరించారని తెలిపారు.

## ఏపీ కేబినెట్ భేటీ.. అజెండాలో కీలక అంశాలు!



అమరావతి,అక్షర టైమ్స్:-

ఏపీ సచివాలయంలో రేపు(అక్టోబర్ 16) ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. కీలకమైన ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనున్నట్లు తెలిసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కేబినెట్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై మంత్రి వర్గం చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దేవాలయాల్లో ఛైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. దీపావళి నుంచి ప్రభుత్వం ఇచ్చే ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పథకంపై చర్చించనున్నట్లు తెలిసింది.

## మరో 24 గంటల్లో వాయుగుండం



అమరావతి,అక్షర టైమ్స్:-దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తుందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో రానున్న మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించిందని, ఇది రాగల 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొన్నారు. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించిందని సిసోడియా వివరించారు. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించారు. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, మరోవైపు నైరుతి రుతుపవనాలు మంగళవారంతో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయన్నారు. ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. మరోవైపు మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనితకు సిసోడియా పరిస్థితిని వివరించారు. సిసోడియా అనుక్షణం పరిస్థితిని పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలు

## ముగ్గురు మైనర్లు..




అమరావతి,అక్షర టైమ్స్:-

శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం కేసు సంచలనం సృష్టించింది.. వలస వచ్చిన ఓ ఫ్యామిలీపై దాడి చేసిన దుండగులు.. అర్ధరాత్రి సమయంలో అత్తా కోడళ్లపై గ్యాంగ్ రేపు చేసిన ఘటన కలకలం సృష్టించగా.. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి.. ఘటన జరిగిన 48 గంటల్లోగా నిందితులను అరెస్ట్ చేశారు.. ఈ కేసుపై మీడియాతో మాట్లాడిన ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత.. సత్యసాయి జిల్లాల్లో అత్తా కోడళ్లపై అత్యాచారం చేసిన ఘటనలో 48 గంటల్లో నిందితులను పోలీసులు పట్టుకున్నారని తెలిపారు.. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు ఈ ఘటనలో నిందితులకు వేగంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నాం.. దీనిపై విచారణకు ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నాం అన్నారు. ఇక, సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో ప్రజల భాగస్వామ్యం కూడా కోరుతున్నాం అన్నారు మంత్రి అనిత.. ఇళ్ల వద్ద వ్యాపార వాణిజ్య, సముదాయాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసు శాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు.. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు కూడా ఉన్నాయి.. వాటిని వినియోగించి నేర నియంత్రణకు సహకరించాలన్నారు.. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకే సత్యసాయి జిల్లాలో జరిగిన అత్యాచార ఘటనలో అత్యంత వేగంగా విచారణ కోసం ప్రత్యేక కోర్టుకు కేసును అప్పగించాం అన్నారు. కూడా ఉన్నాయన్నారు.. అందుకే త్వరితగతిన విచారణకు ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం అన్నారు హోంశాఖ మంత్రి అనిత.. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు హోంమంత్రి అనిత.. కాగా, రాష్ట్రంలో సంచలనం రేపిన సామూహిక ఆత్యాచార కేసులో నిందితులను అరెస్ట్ చేశారు.. ఈ నెల 12 అర్ధరాత్రి చిలమత్తూరు మండలంలో అత్తా కోడళ్లపై సామూహిక ఆత్యాచారం జరిగింది.. ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.. అయితే, నిందితుల్లో ముగ్గరు మైనర్లుగా పోలీసులు గుర్తించారు. బళ్లారి ప్రాంతం నుంచి ఉపాధి కోసం వచ్చిన కుటుంబంపై.. అర్ధరాత్రి సమయంలో బైక్ లపై వచ్చిన ఆరుగురు దుండగులు.. తండ్రి, కొడుకుపై దాడి చేసి.. అత్తా కోడళ్లపై అత్యాచారం చేశారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటన సంచలనం రేపగా.. సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. నిందితులను 48 గంటల్లోపు అరెస్ట్ చేసింది..

## కేబినెట్‌లో చర్చకు ప్రభుత్వ నూతన పాలసీలు



అమరావతి,అక్షర టైమ్స్:-

సచివాలయంలో జరగనున్న రాష్ట్ర కేబినెట్ భేటీలో ప్రభుత్వ నూతన పాలసీలు చర్చకు రానున్నాయి. రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా నూతన పారిశ్రామిక విధానంలో ప్రణాళికలను రచించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా రూపొందించిన నూతన పాలసీపై కేబినెట్‌లో చర్చించనున్నారు. మొత్తం 10 ప్రభుత్వ శాఖల్లో నూతన విధానాలను అధికారులు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి వరుస సమీక్షలతో ప్రభుత్వ శాఖల్లో కొత్త పాలసీలు కొలిక్కి వచ్చాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమల్లోకి తెచ్చేలా కొత్త పాలసీల రూపకల్పనపై మంత్రివర్గం చర్చించనుంది. జాబ్ ఫస్ట్ (ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యం) అనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వ పాలసీలు ప్రభుత్వం సిద్ధం చేసింది. పారిశ్రామిక వర్గాల అభిప్రాయాలు, పొరుగు రాష్ట్రాల్లో ఉత్తమ విధానాలతో కొత్త పాలసీల రూపకల్పన జరిగింది. రేపు కేబినెట్ ముందుకు 5-6 పాలసీలను చర్చించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. పారిశ్రామిక అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ , క్లీన్ ఎనర్జీ , ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ , ప్రైవేటు పారిశ్రామిక పార్కులు తదితర పాలసీలు కేబినెట్లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా పారిశ్రామిక పాలసీలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో కసరత్తు చేశారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ఎంఈ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. విద్యుత్ రంగంలో దేశంలోనే ఏపీ అగ్రగామిగా ఉండేలా క్లీన్ ఎనర్జీ పాలసీని కూడా రూపొందించారు

# మొగళ్లూరు లో విత్తనాల పంపిణీ



పొదలకూరు,అక్టోబర్15.అక్షర టైమ్స్:-
పొదలకూరు మండలం మొగళ్లూరులో మంగళవారం రైతులకు మినుము విత్తనాలను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు నాలుగు కిలోల వంతున వీటిని అందజేశారు. సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ దీప ఈ విత్తనాలను పంపిణీ చేశారు.

# టీమిండియా పట్ల హద్దులులేని అభిమానం

## - పోటీ ఎక్కడైనా చలో అంటున్న పొదలకూరు గౌస్ బాషా



పొదలకూరు,అక్టోబర్15.అక్షర టైమ్స్:-
కొందరికి క్రికెట్ అంటే అభిమానం.. మరికొందరికి క్రికెట్ క్రీడాకారులు ఇష్టం.. వారి చిత్రాలు ఉండే టీ షర్టులు ధరించడం, టాటూలు వేయించుకోవడం చేస్తుంటారు. అయితే నెల్లూరు జిల్లా పొదలకూరుకు చెందిన షేక్ గౌస్ బాషా కు టీమిండియా అంటే హద్దులు దాటిన అభిమానం.. గౌస్ బాషా చిరు వ్యాపారి. పొదలకూరులోని రామనగర్ సెంటర్ లో చికెన్ పకోడీ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్న మధ్య తరగతికి చెందిన వ్యక్తి. గత పదేళ్లుగా టీమిండియా వీరాభిమానిగా మారిపోయాడు. తన చిరు సంపాదన లోనే కొంత భాగాన్ని దాచుకొని,దేశంలో ఏ క్రికెట్ స్టేడియంలోనైనా భారత్ జట్టు ఆడుతుందంటే అక్కడికి వెళ్లి చూడటం అలవాటు చేసుకున్నాడు. పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ తో ఇండియా టీం పోటీ పడుతోందంటే ఖచ్చితంగా వెళ్లి తీరతాడు. మూడు వారాల వ్యవధిలో చెన్నై, హైదరాబాద్ లలో టి 20 మ్యాచ్ ల్లో భాగంగా భారత్, బంగ్లాదేశ్ తో పోటీపడిన మ్యాచ్ లకు గౌస్ బాషా వెళ్లి మ్యాచ్ లను తిలకించాడు. జాతీయ జెండా రంగులతో దుస్తులను వేసుకొని, చేత జాతీయ జండా బట్టి ఊపుతూ తన అభిమానాన్ని ప్రదర్శించాడు.

# మైనారిటీ స్కూల్ భవనానికి తాళం



తుంగతుర్తి,అక్టోబర్15.అక్షర టైమ్స్:-
ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న తుంగతుర్తి లోని మైనారిటీ పాఠాశాలలకు దాదాపు 12 నెలల నుండి అద్దె చెల్లించనందున,అద్దె బాకీల విషయంలో అనేక సార్లు ప్రిన్సిపాల్, వినతి పత్రాలు ఇచ్చినా ఏలాంటి స్పందన లేకపోవడంతో ఇప్పటికే అనేక రకాల నోటిసుల ఆధారంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల భవనాలకు తాలలు వేసిన భవన యజమానులు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ స్కూల్ భవనానికి తాళం వేసిన యజమాని. బకాయిలు చెల్లించిన పిదప తిరిగి తాళం తీస్తామన్నారు.రాష్ట్ర వ్యాప్త కమిటీ తీర్మానం మేరకే భవనానికి తాళం వేసినట్లు తెలిపిన యజమాని.దసరా సెలవుల తర్వాత ఈ రోజే స్కూల్స్ పునః ప్రారంభం కావడంతో పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులు బైటనే పడిగాపులు కాస్తున్నారు...ఇంకా విద్యార్థులు పాఠశాలలకు రాకపోవడంతో పరిస్థితి ఒక విధంగా ఉంది...వారు వచ్చిన తర్వాత ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి.

# నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు పలుచోట్ల డ్రైనేజీ కాలువలు

## - ముక్కాసాయి వికాస్ రెడ్డి - ఎమ్మెల్యే అరవ శ్రీధర్





రైల్వే కోడూరు,అక్టోబర్15అక్షర టైమ్స్:-
82 లక్షల వ్యయంతో 1750 మీటర్లు సిమెంట్ రోడ్ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రతి మారుమూల పల్లె పల్లెలకు నూతన వైభవం తీసుకొస్తున్నాం అన్నారు. ప్రభుత్వం పల్లెలకు నూతన వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నామన్నారు.రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా 82 లక్షల రూపాయల వ్యయంతో ఓబులవారిపల్లి,పుల్లంపేట మండలంలో పున్నటివారిపల్లి , జె వడ్డిపల్లి గ్రామం,పున్నటివారిపల్లి అరుంధతి వాడ, జివి పురం, నూకనపల్లి గ్రామంలో, పుల్లంపేట మండలంలోని రంగంపల్లి గ్రామంలో , పలుచోట్ల 1750 మీటర్ల సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు,ఎన్డీఏ కూటమి నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శయనాలంకారంలో దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి



పొదలకూరు,అక్టోబర్15.అక్షర టైమ్స్:-పొదలకూరు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12వ రోజు సోమవారం రాత్రి శయనాలంకారములో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్ కు ఉదయం అభిషేకము, సహస్రనామార్చన, ఖడ్గమాల, త్రిశతి లతో పూజలు నిర్వహించారు. సాయంకాలం దానిమ్మ గింజలు, బాదం పప్పులు, చెర్రీలతో అందంగా అలంకరించారు. అమ్మవారు శయనాలంకారంలో భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి ప్రతిమను అందంగా పూలతో అలంకరించి, ఊయలలో పరుండబెట్టి ఉభయ కర్తలు, భక్తులు, ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిన్నారి సుమాంజలి చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా తన్నీరు శ్రీనివాసులు,కుటుంబ సభ్యులు వ్యవహరించారు.



# పుట్ట సైదులు మరణం తీరని లోటు

## -శ్రద్ధాంజలి ఘటించిన

## -బీసీ నేత ధనుంజయ నాయుడు

హుజూర్నగర్,అక్టోబర్15.అక్షర టైమ్స్:-
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పుట్ట సైదులు మరణం సమాజానికి మరియు బీసీ ఉద్యమానికి తీరని లోటని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.కాచ వారి గూడెం మాజీ సర్పంచి,బిసి ఉద్యమకారుడు పుట్టా సైదులు అనారోగ్యతో మృతిచెందగా హుజూర్నగర్ లోని సైదులు స్వగృహంలో ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... సర్పంచ్ గా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వామపక్ష విద్యార్థి ఉద్యమంలోనూ, యువజన ఉద్యమంలోనూ పనిచేసే ఈ ప్రాంతం లో వారి సమస్యల పరిష్కార కోసం నిరంతరం కృషి చేశాడని ఆయన గుర్తు చేశారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థలకి ఆర్థికంగా సామాజికంగా వెన్నుదన్ను గా నిలచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేవాడని, అలాంటి వ్యక్తి భౌతికంగా దూరం కావడం బాధాకరమని, పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కృషి చేయడమే ఆయనకిచ్చే నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ శ్రీనివాస్, మేకల శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు, శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు అయిల నాగేశ్వరరావు, వివిధ రంగాల ప్రముఖులు పాలకూరి బాబు, పందిరి పుల్లారెడ్డి, ఎండి అజీజ్, పాషా, బత్తిని మల్లయ్య, ఎస్.కె రసూల్ పాల్గొన్నారు.






# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన - ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి,అక్టోబర్15.అక్షర టైమ్స్:-తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన అందే ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మందుల సామెల్ వారి కుటుంబానికి మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా వారి కుటుంబానికి 5000 రూపాయలను అందజేయడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుచింతకుంట్ల వెంకన్న, సింగిల్ పెయింట్ డైరెక్టర్ కేతిరెడ్డి రెడ్డి రవీందర్ రెడ్డి ,గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి యాకయ్య జలగం పరశురాములు, జిలకర శ్రీను, చింతకుంట్ల శివ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## కె.వి.కె శాస్త్రవేత్త వీరయ్య







మైదుకూరు, అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

మండలంలో శివపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్త వీరయ్య మరియు ఏడిఏకృష్ణమూర్తి పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి పి ప్రసన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ప్రస్తుత వరిలో వరిలో వచ్చే చీడపీడలను ఏ రకంగా అరికట్టాలో తెలియజేయడం జరిగింది. రైతులందరూ భాస్వరం ఎరువులను దుక్కిలో వేసుకోవాలి, యూరియా పొటాషి ఎరువులను పై పాటుగా వేసుకోవాలి. 20 రోజులకు మరియు 45 రోజులకు వేసుకోవాలి జొన్నలో వచ్చే కాండం తొలి చూపురుగు నివారణకు కార్బోఫ్యూరన్ గులికలను సుడిలలో వేసుకోవాలి అని అన్నారు.

# ప్రమాదం చెప్పిరాదు అప్రమత్తం అవసరం



## ఎ.ఇ.రమేష్ బాబు

కలసపాడు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

మండల కేంద్రం మండల విద్యుత్ శాఖ అధికారి ఎ.ఇ. రమేష్ బాబు మాట్లాడుతూ బంగాళాకాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా, దాని యొక్క ప్రభావం వలన, విపరీతమైన గాలులు మరియు వర్షాలు ఉండవచ్చును విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటర్లు కానీ ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకొనవలెను. వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు, ఉరుములు, మెరుపులు పిడుగులు వలన ప్రమాదాలు జరగవచ్చును. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన మీ ఊరులో ఉన్న, దగ్గర లో ఉన్న అధికారి కి సబ్ స్టేషన్, ఏ.ఇ. దృష్టికి తీసుకెళ్లాలి.విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి.

# అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను సందర్శించిన వ్యవసాయాధికారి





నందలూరు,అక్టోబర్ 15 అక్షర టైమ్స్:-

మండల పరిధిలోని పాటూరు, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో అధిక వర్షాలకు దెబ్బ తిన్న పంటనలను జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ చంద్రా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పలు సూచనలు ఇచ్చారు. రైతులు పొలం లో నిలబడినటు వంటి నీటిని ప్రత్యేక కాలువల ద్వారా బయటకి పంపించాలి, కింద పడిన వరిని కట్టలుగా కట్టాలి, కోసిన వారి కుప్పలపైన ఉప్పు ద్రావణం పిచికారి చేయాలి, వరి కోతలను వర్షం తగ్గిన తర్వాత మాత్రమే చేపట్టాలని సూచించారు. రైతులకు వర్షాలు పడినపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందుగా సాగు చెయ్యడం వంటి విషయాలని రైతులకు సూచించారు. నష్టపోయిన పంట వివరములను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపడం జరుగుతుందని మరియు రైతులకు తగిన సహాయం ప్రభుత్వం నుంచి అందజేస్తామని తెలిపారు. ఏవైనా రైతులకు సమస్యలు ఉంటే ఆ గ్రామంలోనే ఉన్న రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని కలవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, జి.మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.షణ్ముఖ శ్రీనివాస్, సి.పుష్పాంజలి, జి.సాయి ప్రియ, ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 16వ తేది జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలు,అంగన్వాడి కేంద్రాలకు సెలవు



## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలల కు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు అక్టోబర్ 16 న ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇంట్లోకి దూసుకెళ్లిన కార్బన్ పౌడర్ లారీ



జమ్మలమడుగు,అక్టోబర్ 15అక్షర టైమ్స్:-

వైపు నుండి నల్ల కార్బన్ పౌడర్ లోడుతో ముద్దనూరుకు వస్తున్న లారీ అదుపు తప్పి బ్రిడ్జి, ఢీకొని ఇంట్లోకి దూసుకెళ్లింది. ఆర్టిపిపికి చెందిన ఉద్యోగి రవి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి పులివెందులకు వెళ్తుండగా ముద్దనూరులో గేటు వేయడంతో పక్కన నిలబెట్టుకుని ఉండగా లారీ అతి వేగంగా వచ్చి కారును ఢీ కొట్టడంతో కారు వెనుక భాగం దెబ్బతిని వెనక్కు రివర్స్ తిరిగి లారీతో పాటుగా ఆటో ఇంట్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగక పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

# మరోసారి తమ ఔన్నాత్యాన్ని చాటుకున్న అర్చక పురోహిత సమాఖ్య కమిటీ సభ్యులు

## - అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షులు విజయ్ బట్టర్ స్వామి



కడప,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

కడప నగరంలో దసరా శ్రీ సోమసుందరేశ్వర స్వామి ఊరేగింపు లో అపశ్రుతి జరిగిన విషయం తెలిసినదే అయితే ఊరేగింపులో కరెంట్ షాక్ తో నరసింహులు అనే వ్యక్తి మృతి చెందాడు.ఆ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 10 వేల రూపాయలు నగదు, నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందించిన అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షులు విజయ్ బట్టర్ స్వామి, బాలాజీ ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. విద్యుత్ షాక్ తో మరణించిన నరసింహ కుటుంబాన్ని ఆదుకోవాలని అందుకు దాతలను ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్ అధ్యక్షులు విజయ్ బట్టర్ స్వామి అన్నారు.

# వర్షాలపై సబ్ కలెక్టర్ మీడియా సమావేశం




రాజంపేట,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

పట్టణంలోని సబ్ కలెక్టర్ సభభవనంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి 14వ తేది నుంచి కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాతావరణ శాఖా ఆదేశాల మేరకు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసారన్నారు. పట్టణంలో వర్షపు నీరు ఎక్కువగా నిలువ ఉండే వజ్రం, మార్కెట్, మన్నూరు,శుద్ధగుంతలు, ఆకులవీధి, తదితర 11 ప్రదేశాలను అధికారులు గుర్తించారన్నారు. రైల్వే కోడూరు లో అత్యధికంగా 119 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైయిందన్నారు. కోడూరు మండలపరిధిలోని శెట్టిగుంట లో వర్షాలతో కొంత మేర పంట నష్టమైందన్నారు. పాఠశాలల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా విపత్తు సంభవిస్తే వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ 08565 - 240079 ను సంప్రదించలన్నారు. రాజంపేట డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉండాలన్నారు.

